VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

70 1500

* * * 6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. 230A

విశాలాంధ్ర పత్రిక
చందా వివరాలు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28.00 ...	30.00
ఆరు మాసాలు ...	14.00 ...	15.00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

విశాలాంధ్ర

విజయవాడ | 30-8-1963 • శుక్రవారం | సంపుటి 13 సంచిక 154


నా ఆకర్షణీయమైన దుస్తులకు కారణం
లిబర్టీ షర్ట్ స్
Liberty
మెహర్ క్లాత్ షాప్
ఏలూరు రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ-2

నీగ్రో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకై వాషింగ్టన్‌లో 2 లక్షలమంది ప్రదర్శన

సంపూర్ణ పౌర హక్కులు, సమాన ఉద్యోగావకాశాలు, గృహవసతి కల్పించాలని డిమాండు

నెహ్రూ, రాజుమహేంద్రాల సంభాషణలు

ఉభయ దేశాలకు సంబంధించిన అన్ని విషయాలపై

న్యూఢిల్లీ, ఆగస్టు 28

భారత-నేపాల్‌లమధ్యగల సంబంధాలన్నింటిని గురించి, ముఖ్యంగా అభివృద్ధి కార్యకలాపాల్లో ఉభయదేశాలు పరస్పరం సహకరించుకునే విషయాన్ని గురించి నేడు నేపాల్ రాజు మహేంద్ర ప్రధాని నెహ్రూమధ్య జరిగిన సంభాషణల్లో సమీక్షచేయబడినాయి.

సంభాషణలు ఈ రోజు ఉదయం రాష్ట్రపతి భవనంలో 90 నిమిషాల పాటు జరిగాయి. సంభాషణల అనంతరం శ్రీ నెహ్రూ ఇంటివద్ద నేపాలురాజ దంపతులు విందారగించారు.

(ఉభయ [illegible])

నేపాల్ విషయాలను భారత దేశం [illegible] ప్రయత్నాలను మహేంద్ర సంపూర్ణమైన సంతృప్తిని వెల్లడించారు. 15 నెలల క్రిందట [illegible] “నేపాల్ [illegible]” ఉభయదేశాల మధ్య దూరభి ప్రాయాలను కలిగించడానికి ప్రయత్నించారని ఆనాడు రాజా ఆరోపించారు.

[illegible] సంభాషణల్లో నేపాల్‌లో భారత [illegible] రాజా మహేంద్ర కోరినట్లు తెలుస్తోంది.

[illegible]

కేరళ శాసనసభ్యుడు శ్రీ సుందరం నిరశనవ్రత విరమణ

తిరువనంతపురం, ఆగస్టు 28

కొట్టాయం జిల్లాలోని [illegible] తోటల కార్మికుల హక్కుల [illegible] 16 రోజులుగా నిరశన వ్రతం సాగిస్తున్న కేరళ శాసనసభ్యుడు శ్రీ [illegible] సుందరం నేడు తన నిరశనవ్రతాన్ని విరమించారు. కార్మికులకు ఉద్యోగభద్రత ఉండాలనీ, [illegible] కల్పించాలని ఆయన కోరారు.

ఆ వివాదంలో రాష్ట్ర కార్మికమంత్రి [illegible] విరమించారు.

[illegible] పనిచేసే 800 మంది కార్మికులు [illegible] సాగిస్తున్నారు.

రాష్ట్ర కార్మికమంత్రి సమక్షంలో ఈ వేళ త్రైపాక్షిక మహాసభ జరిగింది. [illegible]

జాతి వివక్ష నశించాలంటూ వాషింగ్టన్‌లో రెండు లక్షలమందికిపైగా నీగ్రోల ప్రదర్శన

పాకిస్తాన్-చైనాల మధ్య వైమానిక ఒప్పందం

కరాచి, ఆగస్టు 29

పాకిస్తాన్ చైనాలమధ్య వైమానిక ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి. [illegible] శ్రీ [illegible] సంతకం చేశారు.

నిర్బంధ పొదుపు పథక నిర్వహణకు 1 కోటి రూపాయలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

ఆర్థికమంత్రిత్వశాఖ తయారు చేసిన అంచనాల ప్రకారం నిర్బంధపొదుపు పథక నిర్వహణకు 1 కోటి రూపాయలు ఖర్చవుతుందని తెలుస్తున్నది.

నీగ్రో హక్కులబిల్లు నెగ్గేందుకు కృషి చేస్తానని ప్రదర్శకులకు కెన్నెడీ వాగ్దానం

వాషింగ్టన్ [illegible]

[illegible] అమెరికా నీగ్రోల [illegible] వాషింగ్టన్ [illegible] ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రదర్శనలో పది వాషింగ్టన్ చేరిన వేలాది నీగ్రోల దీక్షా, నిగ్రహం [illegible] కూడా ఆయన తన ప్రకటనలో [illegible].

నీగ్రో ప్రదర్శన నాయకులలో 10 [illegible] ఆయన ప్రకటించారు.

“ఈ ప్రదర్శన ఇంత క్రమశిక్షణతో జరిగేందుకు ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించినవారూ, అందులో పాల్గొన్నవారందరూ కూడా ప్రశంసాపాత్రులు” అని ఆయన అభినందించారు.

నీగ్రోలకు ఎక్కువగా ఉద్యోగాలు కలిగించడానికి, ఉద్యోగాలివ్వడంలో జాతి వివక్షను అంతమొందించడానికి, తన ప్రభుత్వం కృషి సాగిస్తుందని కెన్నెడీ చెప్పారు. నేటి ప్రదర్శన ముఖ్య డిమాండులలో ఇవి రెండు.

నీగ్రోల హక్కుల బిల్లును [illegible] కాంగ్రెస్ ఆమోదం పొందేందుకు కృషి కొనసాగిస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు.

నేటి ప్రదర్శనకు నాయకత్వం వహించినవారిలో ముఖ్యుడు ఫిలిప్ రాండాల్ఫ్ [illegible] “అమెరికాపట్ల ప్రపంచంలో ఉన్న అభిప్రాయంపై నేటి ప్రదర్శన చాలా ప్రభావం కలిగిస్తుంది” అన్నారు.

[illegible] సమానత్వ పూర్వకంగా, సహకార పూర్వకంగా ఉందని ఆయన అన్నారు.

“ఇది [illegible]” అని తెలిపారు.

పౌరహక్కుల బిల్లును ప్రస్తుత కాంగ్రెసు ఆమోదించడంకూడా సంభవమని ప్రదర్శన నాయకులు భావిస్తున్నారు.

కాంగ్రెసుపై ఒత్తిడి తగ్గకుండా ఉంచేందుకు నిర్ణయం

వాషింగ్టన్, ఆగస్టు 31

[illegible] పౌరహక్కుల బిల్లును ఆమోదించేలాగా కాంగ్రెసుపై ఒత్తిడిని తగ్గించకుండా కొనసాగించడానికి నీగ్రో నాయకులు [illegible] చేశారు.

నిన్నటి ప్రదర్శనలో పాల్గొన్న వేలాది ప్రజలు [illegible] జరిగిపోయాయి. ప్రదర్శన నాయకులు [illegible]

యావత్తు అమెరికాదేశంనుండి విమానాలు రైళ్ళు, కార్లపై ప్రదర్శకుల ఆగమనం

వాషింగ్టన్, ఆగస్టు 28

నీగ్రోలకు సంపూర్ణ పౌరహక్కులు, సమాన ఉద్యోగావకాశాలు, గృహవసతి కల్పించాలని కోరుతూ నేడిక్కడ రెండు లక్షల మందికిపైగా ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనలను బలపరుస్తూ అనేక ఇతర దేశాల్లోకూడా సంఘీభావ ప్రదర్శనలు జరిగాయి.

వాషింగ్టన్ మాన్యుమెంట్ మైదానం నుండి రెండు పూరేగింపులుగా బయలుదేరారు. ఒక పూరేగింపు కాన్‌స్టిట్యూషన్ వీధినుండి సాగింది. రెండవ పూరేగింపు ఇండిపెండెన్స్ ఎవెన్యూ నుండి అబ్రహాం లింకన్ స్మారక చిహ్నం వరకు సాగింది.

ఒక పూరేగింపుకు పురుషులు, మరొక పూరేగింపుకు స్త్రీలు నాయకత్వం వహించారు. రెండు పూరేగింపుల లోనివారు [illegible] పాడుకుంటూ నడిచారు.

వేలాది వాషింగ్టన్ పౌరులు యీ ప్రదర్శనను [illegible] చూశారు.

నగర వీధులలో చాలాకొద్ది సంఖ్యలో మాత్రమే మోటారు వాహనాలు కన్పించాయి.

నగరంలో జరుగుతున్న యీ ప్రదర్శనను తన అధికార భవనం నుంచే [illegible] కెన్నెడీ [illegible] అధ్యక్ష భవనం నుండి [illegible]

విద్యాలయాలలో యీ క్రింది విధానాలు అమలుచేసే కరపత్రాలు పంచారు: జాతి విచక్షణ విధానం అంతరించాలి. పోలీసులనిరంకుశత్వం అంతం కావాలి. నీగ్రోలకు గృహవసతి కల్పించాలి. జాతివిచక్షణ లేకుండా పూర్తి పౌర హక్కులు, సమగ్ర ఉద్యోగ కల్పన చేయాలి, నీగ్రోలను [illegible] గుర్తించడం అవసరం.

ప్రదర్శకులు [illegible] నీగ్రో హక్కులకోసం పోరాడిన అమర వీరుడు డాక్టర్ విలియమ్ డూబోయిస్ స్మారక చిహ్నం దగ్గర కొద్ది నిముషాలు మౌనాన్ని పాటించి శ్రద్ధాంజలి అర్పించిండి.

అమెరికా అంతటినుండి విమానాల పైన, రైళ్ళపైనా, కార్లపైనా ప్రదర్శకులు వచ్చారు.

విదేశాలలో నీగ్రోలపట్ల సంఘీభావం

జాతి విచక్షణకు వ్యతిరేకంగా వాషింగ్టన్ నగరంలో జరుగుతున్న నీగ్రో ప్రదర్శన [illegible] ప్రదర్శన జరిపారు.

లండన్‌లోని అమెరికన్ రాయబార కార్యాలయం ముందు [illegible] ప్రదర్శన జరిపారు.

ఘానా రాజధాని అక్రాలో ప్రజలు [illegible] అమెరికన్ రాయబార కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు.

ఆమ్‌స్టర్‌డామ్ [illegible] నీగ్రోలు [illegible] అమెరికా దౌత్య కార్యాలయంముందు పికెటింగు జరిపారు.

హాంకాంగ్, టోకియో [illegible] కార్మిక సంఘాలు, [illegible] మహిళా సంస్థలు అమెరికన్ దౌత్య కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపాయి.

వాటికన్ సమర్థన

ప్రపంచ [illegible] పోప్ కార్యస్థానమైన వాటికన్ నగర రేడియో, నీగ్రో ప్రదర్శకుల [illegible] ఒక ప్రకటన చేసింది.

కెన్నెడీ సందేశం

ప్రదర్శనకు [illegible] అమెరికా ప్రజలకు ఒక సందేశం [illegible] అందరు పౌరులకు సమాన స్వాతంత్ర్యాలను సాధించడానికి [illegible] 1963 లో [illegible] సాధ్యం [illegible] అన్నారు.

ఆఫ్రికాలో నూతన రాజ్యాలు

ఈ ప్రదర్శనల సందర్భంలో నీగ్రోల హక్కుల సంఘ నాయకుడు ఫిలిప్ రాండొల్ఫ్ ఒకప్రకటన చేస్తూ ఆఫ్రికాలో ఏర్పడిన నూతన రాజ్యాలు అమెరికా లోని నీగ్రోలకు ఎంతో ఉత్సాహాన్ని కలిగించాయని అన్నారు. [illegible] ఆఫ్రికా దేశాల ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను నిర్భయంగా అంతర్జాతీయ సమస్యలపై చెబుతుంటే అమెరికా నీగ్రోలు ఎంతో గర్వపడుతున్నారని అన్నారు.

‘టాస్’ వ్యాఖ్య

మాస్కో, ఆగస్టు 28

అమెరికా దేశపు [illegible] నేటి నీగ్రో మహా ప్రదర్శనం [illegible] సోవియట్ అధికార వార్తాసంస్థ ‘టాస్’ వ్యాఖ్యానించింది. అమెరికాలో నీగ్రో ఉద్యమం నీగ్రో ప్రజా సామాన్యం దృష్టిలో [illegible] దృష్టినికూడా ఆకర్షిస్తున్నదని ‘టాస్’ తెలిపింది.

అల్లరికై వచ్చిన ఫాసిస్టుల అరెస్టు

వాషింగ్టన్, ఆగస్టు 28

నిన్నటి నీగ్రో మహాప్రదర్శనం వాషింగ్టన్ స్మారక చిహ్నం దగ్గర కు [illegible] తెలిసి, అమెరికా నాజీ పార్టీ నాయకుడు లింకన్ రాక్ వెల్, [illegible] పోలీసులు [illegible] అరెస్టు చేశారు.

ఉన్న మంత్రులకే ముఖ్యశాఖల అప్పగింత

ప్రధాని నెహ్రూ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పార్టీపనిని చూడడానికని వర్కింగ్ కమిటీ నిర్ణయించిన ఆగారు కేంద్ర మంత్రుల [illegible] పదవులనుండి విరమించగలరని తెలుస్తోంది.

ఒకటి రెండు రోజుల్లో కాబినెట్ మార్పులను [illegible] ప్రధానమంత్రి ప్రకటించుతారు.

ఇప్పుడున్న సూచనలనుబట్టి ప్రస్తుత రక్షణ శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా శ్రీ శాస్త్రినుండి హోంవ్యవహారాలశాఖను తీసుకొంటారు.

ఆర్థిక మంత్రిత్వ శాఖను శ్రీ టి. టి. కృష్ణమాచారికి అప్పగించుతారు. [illegible] మంత్రిగా ఉన్న శ్రీ స్వరణ్‌సింగ్ ఆహార మంత్రిత్వ శాఖను [illegible].

లండన్‌లో భారత హైకమిషనర్ పదవి నుంచి [illegible] శ్రీ ఎమ్. [illegible]

[illegible] తాము పదవులు వదులుకొంటున్నట్లు తెలిపిన [illegible] శ్రీ నెహ్రూ [illegible] తీసుకోవడానికి తాము సిద్ధమున్నట్లు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

కృష్ణాజలాల వివాదంపై మరో కమిషన్‌నువేసే ఉద్దేశంలేదు

లోక్‌సభలో ఇరిగేషన్, విద్యుత్‌శాఖా మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కృష్ణా నదీజలాల పంపిణీ విషయమై వివిధరాష్ట్రాల మధ్య గల తగాదాను గురించివిచారించేందుకు మరో నూతన కమిషన్‌ను నియమించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని నేడు లోక్‌సభలో ఇరిగేషన్, విద్యుత్‌శాఖా మంత్రి డాక్టరు కె. యల్. రావు తెలియజేశారు.

మహారాష్ట్ర, మరికొన్ని ఇతర ప్రభుత్వాలు నూతన కమిషన్‌పై మరో కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వం ఆలోచించుకున్నదా అని ఆదాన్య్రంగా ప్రశ్నించగా డాక్టర్ రావు పై విధంగా సమాధానమిచ్చారు.

గుల్హాటి కమిషన్ నివేదికతో కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందినదా, సంతృప్తి పడితే దానిపై ఏదైనా ఖచ్చితమైన చర్యలను తీసుకోబోతున్నారా అని కూడా ఆయన ప్రశ్నించారు.

దానికి డాక్టర్ రావు సమాధానమిస్తూ మారో కమిషన్‌ను నియమించాలనే ప్రతిపాదన లేదన్నారు.

అంతకు ముందు డాక్టర్ కె. యల్. రావు శ్రీమతి [illegible] అడిగిన ఒక ప్రశ్నకు [illegible] సమాధానమిస్తూ కృష్ణా [illegible]

ఇరిగేషన్, విద్యుత్ శాఖామంత్రి చేసిన సూచనలను, అందుకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించుచున్నాయని తెలిపారు.

మద్రాసు నగరం అవసరాలకు ఒక కోటి ఘనపుటడుగుల మంచినీటిని సరఫరా చేసే పద్ధతిని మహారాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకొన్నదా అని ప్రశ్నించగా డాక్టర్ రావు జవాబిస్తూ [illegible] మద్రాసుకోసం తీసుకొనే [illegible] మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపిందన్నారు.

శ్రీ [illegible] కేంద్ర ప్రభుత్వం [illegible] మహారాష్ట్ర ప్రభుత్వం [illegible] ప్రకటన కేంద్రప్రభుత్వం [illegible] ఆ రాష్ట్ర ప్రభుత్వం [illegible] కేంద్ర [illegible]

[illegible] ఆంధ్ర ప్రభుత్వం [illegible]

ఉద్యోగాల నిచ్చేందుకు మైసూరు ప్రభుత్వ కొత్త నిబంధనలు

బెంగుళూరు, ఆగస్టు 29

[illegible] ప్రభుత్వ ఉద్యోగాలను [illegible] పద్ధతి [illegible] మైసూరు ప్రభుత్వం నిర్ణయించింది.

మంత్రివర్గం [illegible] తన ఉపసంఘం రూపొందించిన నిబంధనలను అంగీకరించింది. [illegible] నిబంధనలద్వారా నిర్వచించారు.

ఈ జాతికి 12 శాతంవరకు రూపొందించిన [illegible] కొన్ని ప్రత్యేక [illegible] ఉద్యోగాలను 30 శాతం [illegible] 18 శాతం, [illegible] ఉద్యోగాలను [illegible] శాతం [illegible] ప్రభుత్వం [illegible]

[illegible]

“ఇప్పుడు మైకులో చెప్పింది బండి వస్తుందనా! రాదనా! లేక యాక్సిడెంటనా!”

“ఐరాస సమావేశానికి వెళ్ళబోవడం లేదు” క్రుశ్చేవ్ ప్రకటన

[illegible] ఆగస్టు 28

[illegible]

చేసు తెలియచేశారు.

[illegible] అరబ్ రిపబ్లిక్ [illegible], కాని రేపే ఇంకా నిర్ణయం కాలేదని క్రుశ్చేవ్ అన్నారు.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో [illegible] ఈ విషయాన్ని తెలియజేశారు.

[illegible]

బొగ్గు నిల్వలపై పరిశీలనాకమిటీ నివేదిక

1965 నాటికి పూర్తవుతుందని అలగేశన్

న్యూఢిల్లీ, ఆగస్టు 28

దేశంలో వున్న బొగ్గునిల్వలనుగురించి పరిశీలన జరుపుతున్న ప్రత్యేక కమిటీ తనపనిని 1965 మార్చినాటికి చేస్తుందని గనులు, ఇంధనాలశాఖామంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు శ్రీ భక్తదర్శన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇప్పటికి రాణిగంజ్, ఝరియా ల్లోని బొకారో గనుల నివేదికలను కమిటీ అందజేసిందని ఆయన అన్నారు.

అస్సాంలోని పశ్చిమ దిరాగ్ గిరి ప్రాంతంలోని 2220 ఎకరాల ప్రాంతములో బొగ్గు వున్నట్లు గుర్తించటం జరిగిందనీ, ఈ సంవత్సరం అక్టోబరు నెల మధ్యలో డ్రిల్లింగ్ పని ప్రారంభం కాగలదని అన్నారు.

ఈ లోగా ఆ ప్రాంతానికి డ్రిల్లింగ్ పనిముట్లను, ఇతర యంత్రాలనుతీసుకు వెళ్ళడానికి అవసరమయిన రోడ్లపనంతటి పనిని పూర్తి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు.

జకార్తాకార్మిక మహాసభకు ఐ.ఎన్.టి.యు.సి. విముఖత.

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ఇండొనీషియా ట్రేడ్ యూనియన్ సంస్థలు యేర్పాటు చేస్తున్న ఆఫ్రో-ఆసియా కార్మిక మహాసభ సమావేశంలలో చేరరాదని ఐ. ఎన్. టి. యు. సి నిర్ణయించింది.

ఐ. యన్. టి. యు. సి. ప్రధానకార్యదర్శి శ్రీ యన్. కె. భట్, యీ మహాసభ సన్నాహక కమిటీకి వ్రాసిన ఒక లేఖలో యీ నిర్ణయాన్ని తెలియజేశారు.

శాంతి, స్వేచ్ఛ ప్రజాస్వామ్యాల ఆదర్శాలకు కట్టుబడి వున్న భారతదేశంపై చైనావారు జరిపిన దురాక్రమణను ఖండించ నిరాకరించిన కొన్ని దేశాలవారు యేర్పాటు చేస్తున్న యిటువంటి మహాసభలో తమ సంస్థ పాల్గొనజాలదని ఆయన అన్నారు.

దేశఐక్యతకు ప్రమాదకరంగా కొన్ని రాజకీయ పక్షాలవైఖరి

అందువల్ల అవసరమైతే వచ్చేసార్వత్రికఎన్నికలు రద్దుచేయగలనని డాక్టర్ సుకర్నో హెచ్చరిక

పుర్వాకర్తో, మధ్యజావా, ఆగస్టు 28

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఇండొనీషియా ప్రజల ఐక్యతకు ప్రమాదం కలిగించేదిగా ఉన్నట్లు కన్పించేటట్లయితే భవిష్యత్తులో అలాంటి సార్వత్రిక ఎన్నికలు జరగకుండా తాను రద్దుచేయగలనని ఇండొనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

ఇండొనీషియా నేషనలిస్టు పార్టీ 10వ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ, వచ్చే సార్వత్రిక ఎన్నికల నిమిత్తం కొన్ని రాజకీయ పార్టీలు అనిశ్చిత పద్ధతులద్వారా నిధులు సేకరిస్తున్నట్లు తనకు తెలిసిందని డా॥ సుకర్నో చెప్పారు. ఇదొక ప్రమాదకర పరిస్థితి యని, ఇది కనుక నివారింపబడక పోయినట్లయితే, దేశఐక్యతకే ప్రమాదం ఏర్పడ గలదని ఆయన అన్నారు.

తన దేశం, తన ప్రజల రక్షణార్థం అవసరమైతే వచ్చే సార్వత్రిక ఎన్నికలను రద్దుచేసే బాధ్యతను తాను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ సుకర్నో ప్రకటించారు.

మలేషియా ఏర్పాటుకు సంప్రతింపులు

మలయా ప్రధాని సంసిద్ధత

కౌలాలంపూర్, ఆగస్టు 27

మలేషియా సమస్య గూర్చి ఇండొనీషియా నాయకులతో తిరిగి సంప్రతింపులు జరిపేందుకు సిద్ధంగా వున్నాననీ, మలయా ప్రధాని టుంకూ అబ్దుల్ రహ్మాన్ నేడిక్కడ పార్టీ కార్యకర్తల గోష్ఠిలో ప్రకటించారు. అవసరమైతే తన విదేశాంగశాఖ స్థాయీ కార్యదర్శిని యిందుకోసం జకార్తా పంపడానికి కూడా సిద్ధమేనని ఆయన అన్నారు.

మలేషియా సమాఖ్య ఏర్పాటు సెప్టెంబరు 16 వ తేదీకి వాయిదా

కౌలాలంపూర్, ఆగస్టు 29

మలేషియా సమాఖ్య ఏర్పాటు సెప్టెంబరు 16వ తేదీకి మార్చబడినట్లు నేడిక్కడ ప్రకటించారు.

ఇంతవరకు ప్రకటించబడిన ప్రకారం ఆగస్టు 31 తేదీ మలేషియా ఏర్పాటు కావలసి ఉంది. కాని ఇండొనీషియా, ఫిలిప్పైన్స్ ఒత్తిడి మూలంగా ఈమార్పు జరిగింది.

సమాఖ్య ఏర్పాటుకు ముందే ఉత్తర బోర్నియో ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడానికి మలయా బ్రిటన్ ప్రభుత్వాలు అంగీకరించాయి.

ఐ. రా. స. పరిశీలకబృందం సెప్టెంబరు 14వ తేదీ కల్లా బోర్నియోలో తన పనిని పూర్తిచేస్తుందని మలయా విదేశాంగ శాఖ ప్రకటించింది.

భారత-చైనా సరిహద్దు పరిస్థితిపై రాజ్యసభచర్చ

సెప్టెంబర్ 2 న

న్యూఢిల్లీ, ఆగస్టు 28

భారత - చైనా సరిహద్దు పరిస్థితితో బాటు అంతర్జాతీయ పరిస్థితిపై కూడా వచ్చేనెల 2వ తేదీన రాజ్యసభలో చర్చ జరుగగల దనుకుంటున్నారు.

మనదేశ సరిహద్దుల్లో చైనా సైనిక బలగాల మోహరింపును గురించిన విషయంలో కొలంబో ప్రతిపాదనలు తెల్పిన తీర్మానంపై యీ నెల 16వ తేదీన ప్రధాని నెహ్రూ ఉభయసభల్లోనూ ఒక ప్రకటన చేశారు.

ఈ సారి అంతర్జాతీయ పరిస్థితిపై జరిగే చర్చ ప్రధాని ప్రతిపాదనపైనే జరగనున్నది.

దేశప్రజల సగటు దినసరి ఆదాయం

లోక్ సభలో తిరిగి ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 28

[illegible] ప్రజల సగటు దినసరి ఆదాయం [illegible] రోజు లోక్ [illegible] మైంది.

దేశంలోని 21 కోట్ల మంది ప్రజల దినసరి ఆదాయం మూడణాలకు హెచ్చుగా లేదని వాదించిన డాక్టర్ లోహియా తన వాదనలను నిరాకరించగలరా అని ప్రధానిని సవాల్ చేశారు. పోయినవారం నాడు కార్మిక మంత్రి శ్రీ నందా చేసిన ప్రకటన సత్యాలను పెడదారి పెట్టించేవిగానూ, ప్రామాణికత రహితంగానూ వుందని ఆయనఅన్నారు.

శ్రీ లోహియా వ్రాసిన లేఖను మంత్రికి అందజేశామనీ, ఆయన సమాధానం వచ్చే వరకు వేచి వుండవలసిందని స్పీకర్, శ్రీ లోహియాకు సలహా యిచ్చారు.

ప్రజలు ఆకలితో మలమల మాడుతుండగా మంత్రులు అబద్ధాలాడటం తగదని వ్యాఖ్యానిస్తూ లోహియా తన స్థానంలో కూర్చున్నారు.

కర్నూలు, ఆగస్టు 28

కర్నూలు ఓరియంటల్ హైస్కూలు ఉపాధ్యాయులకూ, సిబ్బందికీ 6 నెలలుగా జీతాలు లేవు. అందుచే ఉపాధ్యాయులు సిబ్బంది నానా ఇబ్బంది పడుతున్నారు. సగం పాఠశాల పూర్తిగా పడిపోయి విద్యార్థులకు యేమాత్రమూ సౌకర్యం లేదు.

ప్రత్యేక వివాహాల సవరణ బిల్లుకు లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

బలమయిన సంప్రదాయం ఉండే పక్షంలో నిషిద్ధసంబంధాల జాబితాలోని ఇద్దరు వివాహం చేసుకోవడానికి అవకాశం యిచ్చే ప్రత్యేక వివాహాల (సవరణ) బిల్లును నేడు లోక్ సభ ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 76 గురు, వ్యతిరేకంగా ఇద్దరు వోటు చేశారు.

బిల్లును రాజ్యసభ ఇదివరకే ఆమోదించింది.

చర్చకు డిప్యూటీ న్యాయశాఖామంత్రి శ్రీ బి. మిశ్రా సమాధానమిస్తూ న్యాయశాస్త్రానికి సంప్రదాయమే ప్రధానమనీ, ఆధారమనీ, అందువలన దానిని నిర్లక్ష్యం చేయడానికి వీలులేదని అన్నారు.

ఈ బిల్లును శ్రీ వి. రాజగోపాలరావు [illegible] దగ్గర బంధుత్వం కలవారు పెండ్లి చేసుకోవడానికి నిషేధం వుందని, అయితే చాలా కాలంగా వస్తున్న ఆచారం అందుకు భిన్నంగా వుంటే, ప్రత్యేక వివాహ చట్టంలో అలాంటి వివాహాలకు అవకాశం యివ్వాలని కోరిందన్నారు.

ఈ [illegible] శ్రీ యం. యస్. త్రివేది (మధ్యప్రదేశ్) వ్యతిరేకించి ఓటింగుకు కోరగా 70 వోట్ల మెజారిటీతో బిల్లు ఆమోదించబడింది.

శ్రీమతి విమలాదేవి (కమ్యూనిస్టు - ఆంధ్ర) మాట్లాడుతూ బిల్లును బలపరచారు. అయితే దగ్గర బంధువులుగా వున్నవారిమధ్య వివాహాలను నిషేధించాలన్నారు. దగ్గర బంధువులు వివాహం చేసుకోవటం తగదు. అలాంటి వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలను విద్య ద్వారా చైతన్యపరచడానికి ప్రభుత్వం పూనుకోవాలన్నారు.

శ్రీమతి సరోజిని మహిషి (కాంగ్రెస్-మైసూరు) బిల్లును బలపరచారు.

శ్రీ యమ్. యస్. అణే (ఇండిపెండెంట్-మహారాష్ట్ర) ఈ బిల్లు సంఘ సంస్కరణకు విరుద్ధమని త్రివేది అభిప్రాయంతో తాను ఏకీభవించలేనన్నారు.

ఆ గ్రామమే న్యాయశాస్త్రానికి ఆధారమనీ, ఆచారాన్ని గౌరవించాలని ఆయనన్నారు.

బిల్లుపై శ్రీ డి. సి. శర్మ, శ్రీ ఎమ్. [illegible], శ్రీ యశ్‌పాల్ సింగ్, శ్రీ ఆర్. [illegible] కూడా మాట్లాడారు.

1965-66 నాటికి ఇంజనీరింగ్ సీట్లు వేలకు పెరుగుదల

శ్రీ కబీర్ [illegible]

న్యూఢిల్లీ, ఆగస్టు 28

1965-66 విద్యా సంవత్సరంనాటికి దేశంలో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశ సంఖ్యను 21,195 కు పెరగనున్నదని విశ్వసిస్తున్నట్లు కేంద్ర శాస్త్రీయ పరిశోధనా శాఖామంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నేడు పార్లమెంటరీ సలహా సంఘానికి తెలియజేశారు.

ప్రస్తుతం ప్రవేశ సంఖ్య 17,070 వుంది.

అత్యవసర పరిస్థితిలో క్రొత్త ఇంజనీరింగ్ కళాశాలలు ప్రారంభించడం సాధ్యం కాదుగనక వున్న కళాశాలలను విస్తృతపరచటంద్వారా అదనంగా 4,810 మందికి ప్రవేశ అవకాశాలు కల్పించబడతాయని ఆయన చెప్పారు.

నెప్పుడు మూడు సంవత్సరాల ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా మరో 1085 సీట్లు అదనంగా ఏర్పాటవుతాయని అన్నారు.

ఈ పథకాలను అమలుజరపటం ద్వారా మూడవ ప్రణాళికాంతానికి 20,000 మందికి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశ అవకాశాలు కల్పించటంలో సఫలం కాగలమని అన్నారు.

అత్యవసర పరిస్థితిని ఎదిరించటంలో ఇదివరకు అనుమతి లభించిన కళాశాలలు ప్రారంభం అవుతాయని, ఫలితంగా మొత్తం సీట్లు 22,720కి పెరుగుతాయని చెప్పారు.

ప్రస్తుతం దేశంలో 281 పాలిటెక్నిక్ కళాశాలలున్నాయనీ, అందులో 80,830 మందికి ప్రస్తుతం ప్రవేశం కల్పించబడుతున్నదని అన్నారు. 1965-66 నాటికి డిప్లొమా కోర్సులో ప్రవేశ సంఖ్య 50,000 లకు పెరగగలదనికూడా ఆయన వివరించారు.

అణ్వస్త్ర పరీక్షల సంపూర్ణ నిషేధం

సాధనకై విస్తృతసమావేశం జరగాలన్న చైనా ప్రతిపాదనకు ఇండొనేషియా సమర్థన

పుర్వాకర్తో, ఆగస్టు 28

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందంపై సంతకం చేయడానికి ఇండొనీషియా ఇష్టపడిందని, అయితే అణ్వస్త్ర పరీక్షల సంపూర్ణ నిషేధం సాధించడంకోసం విస్తృత మహాసభ జరపాలని చైనా చేసిన ప్రతిపాదనను కూడా ఇండొనీషియా అంగీకరిస్తుందని ఇండొనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో నేటిరాత్రి ఇక్కడొక గొప్ప బహిరంగసభలో చెప్పారు.

మనం యావత్తు అణ్వాయుధాలను సముద్రంలో కలిపివేయాలనికూడా ఆయన అన్నారు.

ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రజలు మలేషియా సమాఖ్యలో చేరడానికి ఇష్టపడినట్లయితే, మనం వారి కోరికలను మన్నించవలసి వుంటుందని అయితే వారు బ్రిటిష్ సృష్టియైన మలేషియా ఏర్పాటును తిరస్కరిస్తారని తనకు గట్టి నమ్మకం కలదని ఆయన అన్నారు. డా॥ సుకర్నో ఈ విషయం ప్రకటించగానే సభలో [illegible] ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

అంతకు ముందు డా॥ సుకర్నో, ఇండొనీషియా నేషనలిస్టు పార్టీ పదవ వార్షిక మహాసభ ప్రారంభ సభలో మాట్లాడుతూ, మలేషియా సమాఖ్య ఏర్పాటును ఇండొనీషియా ఈ నాటికీ వ్యతిరేకిస్తుందని ప్రకటించారు.

అయితే, ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రజలు మలేషియా సమాఖ్యతో సమైక్యం కావడానికి యథార్థంగా వాంఛిస్తున్నట్లయితే, వారి కోర్కెలను ఇండొనీషియా తిరస్కరించదని ఆయన చెప్పారు. అయితే ఉత్తరబోర్నియో, సారవాక్ ప్రజలు బ్రిటిష్ సృష్టియైన మలేషియా ఏర్పాటును తిరస్కరిస్తారని తనకు గట్టి నమ్మకం కలదని ఆయన అన్నారు.

ప్రజాభిప్రాయాలను గౌరవించడం ఇండొనీషియా ప్రాథమిక సిద్ధాంతం అని ఆయన ప్రకటించారు.

ఉత్తర బోర్నియో, సారవాక్, ఇండొనీషియాకు చెందిన బోర్నియో, కలిబన్, లేదా ఇతర ప్రాంతాలు స్వయం పరిపాలనను కోరుకున్నట్లయితే ఇండొనీషియా అందుకు సహకరించగలదని డా. సుకర్నో తెలియజేశారు.

ప్రజల కోర్కెలకు వ్యతిరేకంగా ఎలాంటి ఒత్తిడి చేయడానికి మేము ఇష్టపడము. అయితే [illegible] యావత్తు ఇండొనీషియా ప్రజానీకమూ తామంతా ఒకటిగా [illegible] ఒకే [illegible] సమైక్యంగా ఉండాలని కోరుకొంటున్నారని ఆయన అన్నారు.

కార్మికుల నష్టపరిహారం బిల్లు

లోక్‌సభలో ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు పనిచేయు తావులో గాయం తగిలి, ప్రమాదానికి గురియైనట్లయితే యజమానులు నష్టపరిహారం చెల్లించాలనే బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

1933 లోనూ 1958 లోనూ ఆమోదించబడిన రెండు చట్టాలు యిదివరకే ఉన్నాయి. ఈ రెండింటికల [illegible] ఆ మొత్తం యజమానులు చెల్లించాలని ఈ బిల్లు నిర్దేశిస్తున్నది.

ఈ బిల్లుపై వ్యాఖ్యానిస్తూ సభ్యుడు శ్రీ అనంతనంబియార్ ప్రసంగిస్తూ ఇది ఎంతో మెరుగైనదైనప్పటికీ క్యాజువల్ కార్మికులకు వర్తింపచేయని దీని లోపం సవరించాలన్నారు.

ఇంతకుముందు సభ్యుడు శ్రీ యస్. యం. బెనర్జీ ప్రసంగిస్తూ, మధ్యంతర భృతులు, క్యాజువల్ కార్మికులకు కూడా ఈ బిల్లు వర్తింపచేయాలి అన్నారు.

రాజ్యసభలో

రాజ్యసభలో ప్రసంగిస్తూ విదేశ వాణిజ్య మంత్రి మనుభాయ్ షా షోలాపూర్ జౌళి మిల్లుల వ్యవహారంలో ప్రభుత్వం విచారణ జరుపుతున్నదన్నారు.

ఢిల్లీలో ఒక క్రొత్త హోటల్‌ను నిర్మించే ఉద్దేశయున్నదని నిర్మాణశాఖ మంత్రి మెహర్‌చంద్ ఖన్నా రాజ్యసభలో అన్నారు.

గోవాలో 140 మంది వ్యాపారస్తులు తమ వద్దనున్న విదేశీ మారకద్రవ్యం వివరాలను ప్రభుత్వానికి తెలియజేశారని ఆర్థికశాఖామంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా అన్నారు.

1963 మందుల, విలాస వస్తువుల బిల్లును రాజ్యసభ నేడు 30 మంది సభ్యులు గల ఉభయసభల సంయుక్త కమిటీకి నివేదించింది.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశం

సెప్టెంబరు 5 వ తేదీన

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పదవులకు రాజీనామాలిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రుల పార్టీ నిర్మాణకార్యకలాపాలకు సంబంధించిన విషయాలను పరిశీలించేందుకు కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సెప్టెంబరు 5వ తేదీన సమావేశం కానున్నది.

అంతేగాక పరిశీలనా ఉపసంఘం పునర్నిర్మాణంగురించి కూడా చర్చించుతారు.

రాజ్యసభ ఉపఎన్నికలకాయితేవనను పరిశీలించేందుకు సెప్టెంబరు 1వ తేదీన ఇష్టాగోష్ఠి సమావేశం జరుగుతుంది.

విజిబిహారాలో దుకాణాల మూసివేత

బక్షీ రాజీనామాకు నిరసన

శ్రీనగర్, ఆగస్టు 28

బక్షీ గులామ్ మహమ్మద్ రాజీనామా నిర్ణయానికి నిరసనగా బిజబిహారా పట్టణంలోని దుకాణాలు నేడు కూడా తెరవలేదు.

తన రాజీనామా నిర్ణయాన్ని జాతీయ మహాసభ కార్యనిర్వాహకవర్గం సాధారణ కౌన్సిల్ పరిశీలిస్తుందని కొంతమంది విద్యార్థి ప్రతినిధులకు శ్రీ బక్షీ నిన్న తెలియజేశారు.

అమెరికా సంస్కృతీ కేంద్రభవన నిర్మాణం

కార్పొరేషన్‌చే స్టే ఆర్డరుజారీ

హైదరాబాద్, ఆగస్టు 28

మునిసిపల్ చట్టంలోని నిబంధనలకు అనుగుణ్యంగా లేనందున అమెరికా సంస్కృతి కేంద్ర భవనాల నిర్మాణాన్ని ఆపుచేయవలసిందిగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ "స్టేఆర్డరు"ను జారీచేసిందని మేయర్ శ్రీమతి కుముదినీదేవి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపారు.

రోడ్డును ఇంకా వెడల్పు చేయాలనే పథకం కార్పొరేషన్‌కు గలదని ఆమె అన్నారు. అంతేగాక ప్రస్తుత భవనం ప్లాను కాలిబాటకు అడ్డం కాగలదని కూడా ఆమె అన్నారు.

స్టే ఆర్డరు 8 నెలలవరకు అమలులో వర్తించగలదని ఆమె చెప్పారు. ఈ లోపున ఆ భవనం కాలిబాటకు అడ్డు పడదని రుజువైతే భవన నిర్మాణాన్ని కొనసాగించవచ్చునన్నారు.

అమెరికా సాంస్కృతిక కేంద్ర భవనాలకు గవర్నరు శంకుస్థాపన చేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీమతి కుముదినీదేవి విలేఖరులప్రశ్నకు జవాబుయిస్తూ కార్పొరేషన్‌కు చెందిన స్థలాలను చట్టవిరుద్ధంగా కొందరు ఆక్రమించుకుంటున్న విషయం కార్పొరేషన్ తెలుసుకున్నదన్నారు. అయితే ఏది ప్రభుత్వ స్థలం, ఏది కార్పొరేషన్ స్థలం అనే విషయం సరిగా తేలనందున ఎలాంటి చర్యతీసుకోలేకపోతున్నదన్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగం

గుళ్లేపల్లి, ఆగస్టు 28

ఇటీవల అనకాపల్లి తాలూకా సబ్బవరం పంచాయితీ సమితి ఏరియా గుళ్లేపల్లి గ్రామ యువజన సంఘం పంచాయితీ సభ్యుడు శ్రీ [illegible] అధ్యక్షతన సమావేశమయింది.

గుళ్లేపల్లి పంచాయితీకి వివిధ అభివృద్ధి పథకముల క్రింద మంజూరు చేసిన నిధులు సక్రమంగా వచ్చిందలేదన్నీ, మంచినీళ్ళ బావులను మురుగు బయటలో త్రవ్వటంవలననూ అవి సరిగా లోతులేక పోవుటవల్లనూ, వాటి నీరు ప్రజల వాడుకకు పనికిరాకుండా పోవుటమూలంగా సుమారు రూ 10 వేలు నిధులు దుర్వినియోగమయినవని సమావేశం విమర్శించింది. మైనర్ ఇరిగేషన్, రోడ్లు, స్కూలు బిల్డింగులుకూడా అంచనాల మేరకు నిర్మించబడకపోవుటవల్ల శిథిలావస్థలో నున్నందున వీటిపై సమగ్ర విచారణ జరిపించి అందులకుబాధ్యులపై చర్యలు జరిపించగలందులకు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

తణుకు డివిజన్ హోటల్‌వర్కర్సు యూనియన్

తణుకు, ఆగస్టు 28

తణుకుడివిజను హోటలువర్కర్సు యూనియన్ జనరల్ బాడీ సమావేశము శ్రీ టి. ఆర్. కె. మూర్తిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ సంగుల సత్యనారాయణగారు కార్యదర్శి నివేదిక సమర్పించారు. క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ చింతకాయల చంద్రరావు, ఉపాధ్యక్షులు: శ్రీ జమ్మి గురుమూర్తి, కార్యదర్శి: శ్రీ యలమాటి నర్సింహం, సహాయ కార్యదర్శి: శ్రీ సంగుల సత్యనారాయణ, కోశాధికారి శ్రీ కృష్ణనాయర్, 14 మంది సభ్యులు.

హోటల్సులో 8 గంటలపని అమలు జరిపించవలసినదిగా లేబరు ఇన్‌స్పెక్టరును కోరుతూ తీర్మానించారు.

జాండు
ఆస్తమా - రిలీఫర్
ఉబ్బసము ఉప్పరపు -దగ్గు
రొమ్ముపడిశెము, కోరింతదగ్గు మొదలగు
వ్యాధుల నివారిణి



2 వ వారం
మద్రాస్ సినీ లేబొరేటరీ వారి-
నరాంతకుడు
దర్శకత్వం
రామన్న
మాటలు-పాటలు
శ్రీశ్రీ
సంగీతం:
పామర్తి
ఆంధ్ర: మహాలక్ష్మీ పిక్చర్స్. సీడెడ్: జయలక్ష్మి. నైజాం: శ్రీనేషనల్ ఆర్టు పిక్చర్స్
REVATHI

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షుడు), పెట్లూరు జగదామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చుయంత్రము, విజయవాడ-4.